


# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

18 వ వసంతంలోకి

బుధవారం 29 జనవరి 2025


## అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తా

### : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

✦ అందుల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధిపై మంత్రి సమీక్ష. ✦ జోగుపేట గాంధీ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.
✦ జోగుపేట పట్టణంలోని స్టేడియంలో ఫుట్బాల్ వాలీబాల్ క్రికెట్ గ్రౌండ్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.
✦ స్టేడియంలో మల్టీపర్పస్ స్టేజ్ ఏర్పాటు. ✦ అందోల్ మున్సిపల్ అభివృద్ధికి టిహెచ్ఎఫ్ ఐడిసి నుండి రూ .30.20 కోట్లు మంజూరు.




మిగతా 4లో



## ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



● కలెక్టర్ అధ్యక్షతన అధికారుల సమన్వయ సమావేశం .
● పరీక్షా సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులు నడపాలి.
● పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు.
● పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి శానిటేషన్ సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలి.

మిగతా 5లో

## గురుకులంలో ప్రవేశానికి వచ్చేనెల 1వ తేది ఆఖరు

### గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ అనురాధ



తూప్రాన్: మేజర్ న్యూస్ : గురుకులంలో ప్రవేశానికి ఫిబ్రవరి 1 ఆఖరు తేదీ అని తూప్రాన్ మండలం దాతర్ పల్లి శివారులోని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యన్.అనురాధ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి 5,6,7,8వ తరగతులు లో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ఫిబ్రవరి 1 ఆఖరి తేదీ అని ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏమైనా సందేహాలుంటే దాతర్ పల్లి గురుకుల పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## దళిత జాతి ముద్దుబిడ్డ కు పద్మశ్రీ అవార్డు

### డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఎర్రోళ్ల రవి



కొండాపూర్ మేజర్ న్యూస్:- దళిత జాతి ముద్దుబిడ్డ జాతి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణమని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఎర్రోళ్ల రవి అన్నారు. అణకారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల కోసం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న నిస్వార్థ సేవకుడు దళిత జాతి ముద్దుబిడ్డ మంద కృష్ణకు పద్మశ్రీ రావడం పట్ల ఎర్రోళ్ల రవి హర్షం వ్యక్తం చేశారు.

## శంకరంపేట (ఆర్) పీ.హెచ్.సీ ఆకస్మికంగా

### తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలో పీ. హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల జరిగాయని డాక్టర్ సాయి సింధూ ను కలెక్టర్ అడగగా 02 ఇప్పటిదాకా పూర్తి చేశామని వివరించారు,అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు.ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యంగా పట్టా భూమి కబ్జా

### రికార్డు ప్రకారం కబ్జా జరిగిందన్న ఆర్ ఐ పై కలెక్టర్ కు ఫిర్యాదు



కొండాపూర్ మేజర్ : దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టా భూమి కబ్జా చేసిన సంఘటన కొండాపూర్ మండలంలోని ముని దేవుని పల్లి గ్రామ రెవెన్యూ శివారులో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన దళిత రైతులకు 60 సర్వే నంబర్లో 60 /ఆ2. ఐదు గుంటలు. 60/జా 1 .1 గుంట. 60 /జ 2 .1 గుంట మొత్తం 7 గుంటల భూమిని ఆనంద రెడ్డి కొనుగోలు చేసి 13 గుంటల భూమి కబ్జా చేశారని బాధిత రైతులు గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు రైతుల ఫిర్యాదు మేరకు %= ×% విచారణకు వెళ్లి రెవెన్యూ రికార్డుల ప్రకారం 13 గుంటల భూమి కబ్జా చేశారని కబ్జా చేసిన భూమిని బాధిత రైతులకు వదిలేయాలని సూచించారు. భూమి కబ్జా చేశారని బాధిత రైతులు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశ్నించగా వారిపై జిల్లా కలెక్టర్ కు భూమి కొనుగోలు చేసిన ఆనంద్ రెడ్డి ఫిర్యాదు చేశారు. భూమి కబ్జా చేశారని ప్రశ్నించినందుకు తనపై ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమని. ఆర్ఐ మహాదేవ తెలిపారు ఈ భూకబ్జాపై ఉన్నత అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.

# రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కార్ : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదా శ్రీనివాస్

**- ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలి- వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కెసిఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారు.- ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు. - ఇపుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి... 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చుస్తున్నారు. - హామీల అమలులో పూర్తి వైఫల్యం.-మహిళలను మోసం చేస్తున్నారు. - ఏడాది గడిచినా మహిళలకు 2500/ రూపాయలు ఎందుకు ఇవ్వడం - ఇవ్వడం లేదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు.- రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్పై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుంది అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు.**



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బోయిని కరుణాకర్ ,60000 డబ్బేట నరేష్ కు 11000 రూపాయలను అనారోగ్యంతో బాధపడి సీఎంఅర్అప్ కోసం అప్లై చేసుకోగా ఈరోజు వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరిష్ రావు మరియు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు అయిన చెక్కులను ఈరోజు వారికి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్నదని అని అన్నారు.ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని, 400 రోజులు పూర్తి అవుతున్న నెరవేర్చలేదు అని వారు అన్నారు.రైతుభరోసా... డిసెంబర్ 3 తర్వాత 7500 అని చెప్పి నేటికీ ఇవ్వలేదు అని వారు గుర్తు చేశారు.ఎన్నికల ముందే కెసిఆర్ యాసంగి రైతుబంధు ఇద్దామని ప్లాన్ చేస్తే రేవంత్ రెడ్డి అడ్డుకున్నారు అని తెలిపారు.కానీ అవే నిధులను యాసంగిలో 5 వేలే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలి పార్టీ శ్రేణులను కోరారు.ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నది అని తెలిపారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలి అని డిమాండ్ చేశారు.రైతు భరోసా 10 వేలను 15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్బాలు కల్పి కోతలు ఎగవేతలతో 12 వేలు ఇస్తున్నారని ,ఒక్కో రైతుకు ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నది అని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కెసిఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలి అని పిలుపు నిచ్చారు.అన్ని విభాగల్లో కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రస్థానం లో నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ ఇపుడు రాష్ట్రాన్నీ ఆదమస్థానానికి దిగజారుస్తున్నారని గ్రామ స్థాయి నేతల నుంచి మంత్రుల స్థాయి వరకు దోచుకుతింటున్నారని వాపోయారు. ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారని ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు అని అన్నారు. ఇపుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి... 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చుస్తున్నారని అన్నారు. హామీల అమలులో పూర్తిగా వైఫల్యం అయినది అని తెలిపారు. మహిళలను మోసం చేస్తున్నారని ఏడాది గడిచినా మహిళలకు 2500/ రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు.వ్యవసాయం చేసుకునే రైతులతో పాటు 22 లక్షల మంది కౌలు రైతులకు భరోసా ఇస్తామన్నారు. వాళ్ళ పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలి.వ్యవసాయ కూలీలకూ ఇస్తామన్న డబ్బులు ఎపుడు ఇస్తారు అని వారు అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రనికి శ్రీ రామ రక్ష అని అన్నారు. ఈ సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్ చాడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, సత్య గౌడ్, అమరెందర్ రెడ్డి, కుంట కిష్టారెడ్డి, సాకలి శ్రీనివాస్, కనకయ్యా, రాజు ,రమేష్, ఎల్లయ్యా, మల్ల గౌడ్, ప్రశాంత్, అదెపు శ్రీనివాస్ సింహం , మైసయ్యా, తదితరులు ఉన్నారు.

# కుడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసిన అధికారులు

**దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్.బారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కూడ వెల్లి మాగామావాస్య జాతరకు వచ్చే భక్తులకు పుణ్యస్నాల కోసం నీటిని విడుదల చేయాలని. దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రోజున ఉదయం విజ్ఞప్తి చేయడంతో నీటి విడుదలకు ఆదేశించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అధికారులు కూడవెల్లి వాగులోకి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అడిగింది తడువుగా నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# దుబ్బాక శాఖలో ఖేలో భారత్ క్రిడోత్సవ

## 2025 ఆటల పోటీలు ప్రారంభంచిన ఏబీవీపీ






దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఖేలో భారత్ క్రిడోత్సవ్ 2025 పేరుతో ఆటల పోటీలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్ హాజరయ్యారు స్వామి వివేకానంద నేతాజీ చిత్రపటాలకు పూలమాలవేసి ఆటల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు శారీరకంగా మానసికంగా దృఢమవ్వాలనే నిశ్చయంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ 2025 తో ప్రతి విద్యార్థి గ్రౌండ్ బాట పట్టే విధంగా విద్యార్థి పరిషత్ ఆలోచిస్తుందన్నారు, ప్రస్తుత సమాజంలో కార్పొరేట్ విద్యతో విద్యార్థులంతా చదువుల వత్తిడి వల్ల గ్రౌండ్ కి ఆమెడ దూరం ఉంటున్న వైనం కానీ ప్రతి విద్యార్థికి చదువు ఎంత అవసరమో శారీరక శ్రమ కూడ అంతే అవసరం అన్నారు. చోడో మొబైల్ చలో మైదాన్ నినాదంతో డ్రగ్స్ లేని సమాజం కోసం ఏబీవీపీ క్రీడ ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్ ఖేల్ కన్వీనర్ వివేక్ కో కన్వీనర్ జస్వంత్ రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేయ జయంతోత్సవానికి పులిమామిడి రాజు కు ఆహ్వానం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని స్థానిక ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి నందు నెలకొనియున్న మృత్యుంజయుడు శ్రీ మార్కండేయ స్వామి జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు కు ఈశ్వర మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ చిలువెరి రవి కుమార్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ శ్రీ మార్కండేయుడు చిన్నప్పటినుండే ఆ పరమశివునికి భక్తుడని, చిరంజీవి వర ప్రసాదితుడని మహా మేధస్సు కలవాడని అందుకే 12 సంవత్సరాలకే మహా భక్తితో ఆ పరమ శివుణ్ణి మెప్పింపజేసి మృత్యుంజయుడు అయ్యాడాని పులిమామిడి రాజు అన్నారు. కావున ఫిబ్రవరి 1 శనివారం నాడు జరిగేటువంటి శ్రీ మార్కండేయ మహర్షి వారి జన్మదినమును పురస్కరించుకొని నిర్వహించేటువంటి ఈ జయంతి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతకేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు



చిలువెరి రవి కుమార్, కోశాధికారి రుమాండ్ల రాజు, ప్రచార కార్యదర్శి సోమ శంకర్ మరియు పి.ఎం.ఆర్ యువ సేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, ఆనంద్, అఖిల్, నరేష్ పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులను నమ్మవద్దు : సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి



నంగునూర్ మేజర్ న్యూస్: ఆడపిల్లలు భద్రత ఉన్న చోటనే ఉండాలి అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎస్.స్వాతిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం కేజీబీవీ విద్యార్థినిలతో పాటు, నర్మెట్ట ఉన్నత పాఠశాల బాలికలకు చట్టాలు, బాలల హక్కులపై న్యాయ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సిద్దిపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్.స్వాతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా కోర్టుకు వచ్చి ఉచితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా సంప్రదించ వచ్చని అన్నారు. ఏదైనా సంఘటన జరిగినచో 100 నంబర్ ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధించినట్లయితే ఫోక్సో చట్టం నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం కఠినంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని చెప్పారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహం జరిగినప్పటికీ, కోర్టును ఆశ్రయిస్తే వివాహం అట్టి వివాహం చెల్లనేరదని,రద్దవుతుందని చెప్పారు. సైబర్ క్రైమ్ నేరాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు సాధ్యమైనంత వరకు సమస్యల జోలికి వెళ్లకూడదని సూచించారు బాలల చట్టాలపై ,హక్కులపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ ఎం శ్రీను, రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్ ,సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మరాములు, కేజీబివి ఇంచార్జి ప్రత్యేక అధికారి అమీదా బేగం, మాజి ఎంపీటీసీ సభ్యుడు బాబు, నాయకులు కనకయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాలను సందర్శించిన

## - మండల వ్యవసాయ అధికారి సతీష్



కోహెడ మేజర్ న్యూస్ : మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ పలు రైతుల వరి పంట పొలాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వరిలో మొగి పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున దాని నివారణకి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400జిర్/ఎకరం ఆర్ఓ క్లోరాంత్రనిలిప్రోల్ 60 ఎంఎల్/ఎకరం మందును పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా యూరియా దఫా దఫాలుగా వాడుకోవాలని మోతాదుకి మించి వాడొద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి రూప రైతులు బండారి వెంకటయ్య,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిది పేదల పాలిటి వరం

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలానికి సుమారుగా 13 గ్రామలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు 11. 88.500 లక్షల రూపాయల విలువగల చెక్కులను మంగళవారం రోజున కొల్చారం లోని బాబా ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు అందించడం జరిగింది సీఎం సహాయనిధి అంటే పేదలకు ఎంతో ఉపయోగపడే పథకం కాబట్టి ఇట్టి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దరఖాస్తులను పరిశీలిస్తూ పేదలకు చేయూతగా సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతున్నాయి. పేదలకు బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలం పై ప్రత్యేక దృశ్య సారిస్తానని మరియు ఎప్పుడు పిలిచినా కొల్చారం మండలానికి చేదోడుగా ఉంటూ నా వంతు సహకారం అందిస్తానీ సందర్భంగా మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ సీనియర్ నాయకులు దేవన గారి శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి ట్రెజరంగ్ మధు-సూదన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లూరు అనిల్ కుమర్ ఏళు గారి శ్రీనివాస్ రెడ్డి .మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యఅక్రమ్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం డాక్టర్





బాలరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్ జనార్దన్ రెడ్డి అంజా గౌడ్ రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ బీసీ సెల్ నాయకులు ఆగం గౌడ్ వెంకట్ గౌడ్ విజయ్ కుమార్. మాజీ సర్పంచులు సునీత వెంకట్ గౌడ్ నాగరాణి నర్సింలు ఎస్టీ సెల్ నాయకులు పాండు నాయక్ వడ్ల చంద్రం . పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బల్వంత పూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించడం హర్షణీయం



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని బల్వంతపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకోవడం జరిగింది. అందుకు ప్రభుత్వం మన గ్రామాన్ని ఎంచుకున్నందున ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా బల్వంతపూర్ గ్రామానికి ఇచ్చినందుకు మన గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి,కి మంత్రులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి కొండా సురేఖకు తుమ్మల నాగేశ్వరరావుకు ఉత్తంకుమార్ రెడ్డి కి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి. ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. బల్వంతపూర్ గ్రామానికి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి మన నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యతతోనే అభివృద్ధిచెందుతారు

## - అధ్యక్షుడు నాగుల విజయ్ కుమార్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు ఐక్యతతో ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సదాశివపేట ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు సంఘం సమావేశం శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సదాశివపేట పట్టణ మరియు మండల గ్రామాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ఇట్టి విషయంపై ఏకాభిప్రాయంతో ఐక్యమత్యంగా ధరలను నిర్ణయించి ఒక్కతాటిపై నడవాలని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగుల విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కొత్త టెక్నాలజిల కెమెరాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. అందుకు అనుగుణంగా ధరలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్స్ అందంగా



ఫోటోలు తీయడానికి.. వాటిని అపురూపంగా మార్చడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఫోటోగ్రాఫర్లు మ్యారేజ్ ఈవెంట్లకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, శ్రీనివాస్,అశోక్, నరేష్, మధు, రాము, సంగమేష్, రుమాండ్ల రాజు, నాగేష్, వీరేశం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్



బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ పేర్కొన్నారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన అట్లా అనిల్,అమరగొండ బాలయ్య లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు.దామోదర్ మాట్లాడుతూ పేదల వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ మనోధైర్యాన్నిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,నాయకులు బైర సంతోష్,రాజేశం,రాజమల్లు, మహిపాల్,పర్శరాములు,రమేశ్,భాస్కర్,తిరుపతి, అజయ్,శ్రీనివాస్,తిరుపతి,సంజీవరావు తదితరులు పాలొగొన్నారు.

# రెవెన్యూ డివిజన్ సాధన మహాధర్నా విజయవంతం చేయాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 30న చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ దూల్మిట్ట మండల అధ్యక్షులు చొప్పరి సాగర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో కరపత్రం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఈ నెల 30న చేపట్టిన మహా ధర్నాలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, సిపిఎం పార్టీ దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, వివిధ పార్టీల నాయకులు పలువురు జాలపల్లి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామంలో సంక్షేమ పథకాలు అమలు




కొండాపూర్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. కొత్త రేషన్ కార్డుల పంపిణీ. రైతు భరోసా పథకాలను కొండాపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందించినందుకు కొండాపూర్ గ్రామ ప్రజలను తరపున టీ జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డికి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు. అధికారులకు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం మాలిపటేల్ ప్రభు కు ఘన సన్మానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నుండి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర శాఖలో సహాయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మాలి పటేల్ ప్రభను ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం సంగారెడ్డి జిల్లా వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు పూసల లింగా గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, జిల్లా అధ్యక్షులు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఆంథోనీ రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు రాష్ట్ర కమిటీ లో సంగారెడ్డి జిల్లాకు ప్రాముఖ్యత ఇవ్వడము చాలా సంతోషకరం అని రాష్ట్ర కమిటీ జిల్లా పక్షాన సంగారెడ్డి జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడిన సదాశివపేట శాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న తరుణం ఇలాంటి సమయంలో అందరం కలిసి కట్టుగా ఉండి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పాఠశాలను అభివృద్ధి చేసుకొని ఉత్తమ విద్యను అందించాలా అని అన్నారు. మరి కొద్ది రోజుల్లో అమలు కనున్న నూతన విద్యా విధానానికి స్వాగతం పలుకుతూ మన పాఠశాలలను మన ఉపాధ్యాయుల యొక్క స్కిల్స్ ను పెంచుకొని కార్పొరేట్ విద్యాసంస్థలకు కాంగ్ తినిపించేలా పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలి అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా మాటిచ్చారు. ఇలాంటి సమయంలో మనం కూడా ఉత్తమ విద్యను అందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తమ ఫలితాలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం నూతన సంగారెడ్డి జిల్లా టీఆర్ఎస్ఎంఏ (ట్రస్మ) డైరీని విడుదల చేయడం జరిగింది.

# అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తా

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: అందోల్ జోగిపేట మున్సిపాలిటీ జిల్లాలోని తలమానికంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందోల్ మున్సిపాలిటీ పరిధిలోని అందోల్ జోగిపేట పట్టణాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకురానినట్లు మంత్రి ప్రకటించారు. అందోల్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసి అందోల్ చెరువులో బోటింగ్ సౌకర్యం ఇతర వినోద కార్యక్రమాల కల్పనకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అందోల్ చెరువు కట్ట పై పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన శాఖ అధికారులను ఆదేశించారు. ఆందోల్ ట్యాంక్ బండ్ పర్యటకుల కోసం బోటింగ్ సౌకర్యం రెస్టారెంట్ ఏర్పాటు, ట్యాంక్ బండ్ యుటిఫికేషన్ వాకింగ్ ట్రాక్ నిర్మాణం పై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమీక్షలు పట్టణంలో నిర్మిస్తున్న ఆధునిక లైబ్రరీ మున్సిపల్ ఆఫీస్ పనుల పురోగతిపై చర్చించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో ఉన్న గాంధీ పార్క్ ఆధునికరణ పనులు వెంటనే పూర్తయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. అందోల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి యు ఎఫ్ ఐ డి సి) నుండి 30 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై మంత్రి చర్చించారు. మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనల్లో ఆందోల్ లో నిర్మిస్తున్న ప్రతిపాదిత ఏం ఫార్మసీ కళాశాల, ఇతర విద్యాసంస్థల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు . స్థానిక ఆర్డిఓ రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో



పరిశీలించారు .ఈ సందర్భంగా విద్యాసంస్థల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ్ బ్యాంకును సమకూర్చాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్డిఓ పాండు నాయక్ , పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి కుమార్, ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ గా జోగిపేట పెద్ద చెరువు

## ✦ త్వరలో బోటింగ్ సౌకర్యం కల్పిస్తాం : మంత్రి దామోదర్ రాజనర్సింహ



అందోల్ మేజర్ న్యూస్ : అందోల్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి కృషి చేస్తామని అందోల్ శాసనసభ్యులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, మంగళవారం ఆయన ఆందోల్ మండలంలోని అందోల్ పెద్ద చెరువును అధికారులతో కలిసి పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ అందోల్ చెరువు కట్టపై సిసి రోడ్లు బటర్ఫ్లై లైట్లు పార్కులు చెరువులో బోటింగ్ ఏర్పాటుచేసి మినీ ట్యాంక్ బండ్ గా తీర్చి దిద్దుతా మని, ఆయన పేర్కొన్నారు, ప్రస్తుతం నిలిచిపోయిన పనులను ఆయన పరిశీలించి ఎక్కడి నుండి మొదలు పెట్టాలో అధికారులకు సూచించారు, అంతకుముందు పక్కనే ఉన్న ఆర్డీవో కార్యాలయంలో ఆయన అధికారులతో అందోల్ మండల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్షలో అధికారులతో ప్రస్తుతం అందోల్ లో నడుస్తున్న అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిసింది, ఇంకా అంతకుముందు ఆందోలు లోని 11 41 సర్వేనెంబర్ లో గల గుట్ట ప్రాంతాన్ని కాలినడకన పరిశీలించారు, అక్కడ కొన్ని ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి ఆయన సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది, ఆయన వెంట అందోల్ ఆర్డీవో పాండు, అందోల్ తహసిల్దార్ విష్ణు సాగర్ అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డిటి మధుకర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈ ఈ రవీందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆటల పోటీలు : హాజరైన రూరల్ సిఐ శ్రీనివాస్




సిద్దిపేట:మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆటల పోటీలను ముఖ్య అతిథులుగా వచ్చిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఆటల పోటీల్లో భాగంగా సిద్దిపేట లో కూడా ఈ నెల 28 నుండి 30 వరకు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా,శారీరకంగా దృఢపరచడమేనని అన్నారు. అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు,మొబైల్ ఫోన్ల కి అలవాటు పడి గ్రౌండ్లకు దూరమై ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజంలో కలివిడిగా ఉ ండలేక చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నాయన్నారు. కాబట్టి స్వామి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శారీరక దృఢత్వంతోనే మానసిక దృఢత్వం లభిస్తుందని గ్రహించాలన్నారు. అలాగే విద్యార్థినీ,విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జీవితంలో గెలుపోటములు సహజమని కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని తెలుసుకోవాలన్నారు. కావున ప్రతి విద్యార్థి ఈ టోర్నీలో పాల్గొని ఖేలో భారత్ అభియాన్ ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వివేక్,రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ ప్రశాంత్,నగర కార్యదర్శి పరశురామ్,సిద్దిపేట ఖేల్ కన్వీనర్ సాయి శంకర్,తేజస్వి, శ్రవణ్,అభి,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామపంచాయతీలను అమీన్పూర్ మున్సిపాలిటీలో చేర్చండి

### మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ మండలంలో మిగిలిన. జానకంపేట, వడక్ పల్లి గ్రామాలను అమీన్పూర్ మున్సిపాలిటీలో చేర్చాలని. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ను. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎం ఏ యు డి కార్యాలయంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలను ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. రెండు గ్రామాలు విలీనం కాకపోవడంతో పరిపాలనాపరంగా.. అభివృద్ధి కోణంలో తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మిగిలిన రెండు గ్రామాల అంశంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడే డ్రైవర్లకు సన్మానం : డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా 32 సంవత్సరాల పాటు అత్యధిక కాలం డ్రైవింగ్ చేసి ప్రమాదరహిత డ్రైవర్లుగా మెదక్ రీజియన్ లోనే మొదటి మరియు రెండవ స్థానంలలో నిలిచిన సిద్దిపేట డ్రైవర్లు బి.ఎస్.రెడ్డి-290161 ,ఎస్.వెంకటయ్య-290894 ఎంపిక కావడం జరిగి%శీ%దని స్థానిక డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నేడు డిపోలో నిర్వహించబడే అభినందన దినోత్సవం సందర్భంగా ప్రమాదరహిత డ్రైవర్లకు రీజినల్ మేనేజర్ ఎస్.ప్రభులత చేతుల మీదుగా సన్మానం జరుపబడుతుందని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేట డిపోకు మొదటి, రెండవ స్థానం రావడం హర్షించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో సన్మానం పొందనున్న డ్రైవర్లను ఆదర్శంగా తీసుకొని ప్రమాద రహిత డ్రైవర్లుగా నిలవాలని సూచించారు. అంకిత భావంతో పని చేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలో కెసిఆర్ నగర్ లోని జర్నలిస్ట్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో మంగళవారం ట్రస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మిద్దెల యాదగిరి చేతుల మీదుగా సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక అందరి మన్ననాలు పొందిందన్నారు. అలాగే నిజాన్ని నిర్భయంగా రాయడంలో సూర్య దినపత్రిక ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు చింతలపల్లి బాపురెడ్డి, సిద్దిపేట ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి పాతర్ల వెంకటేశ్వర్లు, సూర్య సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మహిపాల్ రెడ్డి, రిపోర్టర్లు లగిశెట్టి సతీష్, భాస్కర్, తిరుపతి, మురళి, రమేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

● కలెక్టర్ అధ్యక్షతన అధికారుల సమన్వయ సమావేశం . ● పరీక్షా సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులు నడపాలి.
● పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు. ● పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి శానిటేషన్ సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలి.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారుల ను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీసీ కెమెరాల నిఘా లో పరీక్షలు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి 3 వ తేదీ నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ ఒకేషనల్ కోర్సులకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్చ్ 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే ప్రధాన పరీక్షలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో పరీక్షలకు 15వేల 984 మంది విద్యార్థులు, ఒకేషనల్ పరీక్షలకు 1681 మొత్తం 17665 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్ విభాగంలో 17,057, ఒకేషనల్ పరీక్షలకు 1431 మొత్తం 18488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ తీసుకెళ్లడం నిషేధం అన్నారు. పరీక్షల నిర్వహణలో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సమస్య , పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం సివిల్స్ స్క్వాడ్స్ బృందం ,సిట్టింగ్ స్క్వాడ్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లను తగినంత మందిని ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డ్ అధికారులకు సూచించారు.



పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖల అధికారులదని , అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, డివిజన్ల వారీగా ఆర్డీవోలు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల ప్రిన్సిపల్స్ పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి టాయిలెట్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులతో అందుబాటులో ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా ఆయారూట్లలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సు సర్వీస్ లను నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరగనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయం మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండవ సెషన్ మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు రెండవ శనివారం, ఆదివారాలు సెలవు దినాలు కలుపుకొని నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల ప్రిన్సిపల్స్ చేపట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు అక్రమాలు జరగకుండా అవసరమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేపట్టాలని పోలీసు ఇంటర్ బోర్డు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ చంద్రశేఖర్ ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి ,పోస్టల్ శాఖ సూపర్నెంట్ మురళి, ఆర్డీవో అరుణ, జిల్లాలోని వివిధ డివిజన్ల ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన : కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....శాస్త్రీయ భావాలపై విద్యార్థినీ విద్యార్థులు అవగాహన హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.మంగళవారం శంకరంపేట ఆర్ మండలంలో మోడల్ పాఠశాలలో ఈడు – ఫీస్తా విద్యా ఉత్సవం ఘణంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల శంకరంపేట్ (ఆర్) నందు, పిల్లల్లో విద్యా మరియు కళానైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా.విద్యార్థులు తాయారు చేసిన వివిధ ప్రాజెక్టులు, నమూనాలను పాఠశాల ప్రాంగణంగా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 250 నమోనాలను ప్రాజెక్టులను ఎంతో ! ఆస్తక్తిగా పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నింస్తూ సామర్థ్యాలను పరీక్షించడం జరిగిందన్నారు . విద్యార్థుల సమాధానాలను వినీ విద్యార్థులను అభినందించమని చెప్పారు. ప్రతి అంశంలో సరికొత్త ఆలోచనతో వారి మేధస్సుకు పదును బెట్టి టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతతో మనకు గుర్తుచేయడం, కొరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు తమ కొత్త ఆలోచనలను ప్రదర్శించేందుకు, ఒకరినొకరు నేర్చుకునేందుకు ఈ ప్రాజెక్టు వేదిక అవుతుందని, అసలైన ఆలోచనాపరులను తెలుసుకునే అవకాశం ఉందన్నారు.ఉపాధాయుల సమన్వయం విద్యార్థుల ఆసక్తిని చూసి ప్రశంశించడం జరిగిందన్నారు. ఆశంతరం పబ్లిక్ పరిక్షలను వ్రాయభోమే 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు త్రగు సూచనలను ఇస్తూ పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కలెక్టర్ బోధన





చేసారు.పట్టుదలను పెంచుకోవాలని ఓటమికి క్రుంగి పోరాదని ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ వాణి కుమారి ఏ ఏపీసి చేరెకిన్ ( స్రవంతి మాజీ సర్పం ఎ - చులు రాజ్ రెడ్డి , మాన్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి కి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చేసిన విజ్ఞప్తి కి స్పందించారు.మంగళవారం రోజున ఉదయం ఉదయమే మంత్రిని కలిసిన కొత్త ప్రభాకర్ రెడ్డి పంట పొలాలు ఎండిపోతున్నాయని,కూడవెల్లి జాతర సందర్భంగా వాగు నీళ్లు లేక వట్టి పోయిందని కూడవెల్లి వాగుతో పాటు రామాయంపేట చిన్న శంకరంపేట కాలువలలోకి మల్లన్న సాగర్ జలాలు విడిచి దుబ్బాక నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలు కాపాడాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి కి స్పందించిన మంత్రివర్యులు వెంటనే నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు.వాగు ప్రవహిస్తున్నందున వాగు పరివాహక రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తాను చేసిన విజ్ఞప్తి కి స్పందించి నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే చిన్న శంకరంపేట రామాయంపేట కాలువలకు నీటిని విడుదల చేయాలని చిన్న కాలువలను పూర్తి చేయాలని కోరారు.

# ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మంగతాయారు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం నూతన మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ గా బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి సహకారంతో నూతన మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, బొల్లారం మున్సిపల్ ఆర్వో నర్సింలు, మేనేజర్ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి, బొల్లారం మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్,స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం ఎత్తుకు వెళ్ళిన గుర్తు తెలియని దుండగులు



కొండపాక మెజార్ న్యూస్: మండల పరిధిలోని బం దా రం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ధ్వంసం చేసి ఎత్తుక వెళ్లారు గ్రామానికి చెందిన పాలడుగు నరసింహారెడ్డి తన వ్యవసాయ వద్ద 25 హెచ్పి కెపాసిటీ గల ట్రాన్స్ఫర్మర్ అమర్చకోగా గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ఫర్మర్లు ధ్వంసం చేసి అందులో ఉన్న దాదాపు 100 కిలోల కాపర్ వైర్ 25 లీటర్ల ఆయిలు ఎత్తుకెళ్లారు రోజు మాదిరిగా రైతు నరసింహారెడ్డి మంగళవారం ఉదయం బావి వద్దకు వచ్చి చూసేసరికి ట్రాన్స్ఫర్ ధ్వంసం కాగా ఇట్టి విషయంపై సంబంధిత అధికారి ఏ ఈ ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు విషయంపై 3 టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించారు.

## 6వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## మున్సిపల్ సిబ్బందికి, పాత్రికేయులకు ఘనంగా సత్కారం

జిన్నారం మేజర్ న్యూస్:గడిచిన ఐదు సంవత్సరాల తమ పదవి కాలం సమయంలో తమ వార్డు అభివృద్ధితో పాటు మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడిన బొల్లారం మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్య కార్మికులు, పాత్రికేయులను 6వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సత్కార కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందిని ఘనంగా పౌర సత్కారం నిర్వహించారు. తొలుత పారిశుద్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి వారి వారి చిత్రపటాలతో కూడుకున్న జ్ఞాపికలను అందిస్తూ శాలువాతో సత్కరించారు. మున్సిపల్ సిబ్బందికి సైతం ఇదే తరహాలో సన్మానం నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ మంగతాయారు మాట్లాడుతూ తమ పదవి కాలంలో పనిచేసిన వారిని గుర్తించుకొని అందరికి సన్మానం చేయడం అభినందనీయం అని, అదేవిదంగా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు చెసి మరిన్ని మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.బొల్లారం మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ నర్సింలు,మేనేజర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ తమతో పాటు సేవలందించిన అందరిని గుర్తించుకొని వారిని సత్కరించడం ద్వారా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి దంపతులు వారి గొప్ప మనసుని చాటుకున్నారని



ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన తమ పదవి కాలం సమయంలో మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులు సహకరించడంతో తమ వార్డు పరిధిలో అభివృద్ధి చేయగలిగామని వారితో పాటు పారిశుద్య కార్మికులు సహాయ సహకారంతో పారిశుద్య లోపం లేకుండా చేయగలిగామని అన్నారు. ఇటీవల మరణించిన పారిశుద్య కార్మికుడు నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.తమ కార్యక్రమానికి అతిద్యం ఇచ్చిన శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకుడు హరికృష్ణ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బాలాజీ నగర్ కాలనీ వాసులు, యువకులు, జిఎమ్ఆర్ ఫాలోవర్సు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయానికి భవనాల పరిశీలన



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: నూతనంగా ఏర్పడిన మండలానికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం కేటాయిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో ఎంపీడీవో కార్యాలయానికి అధికారులను కేటాయించాలని జిల్లా పరిషత్ అధికారులను పంచాయతీరాజ్ కమిషన్ ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు దూల్మిట్ట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఏర్పాటుకు మంగళవారం మద్దూర్ ఎంపీడీవో రామ్మోహన్ గ్రామంలోని వివిధ ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఇందుకు అనువుగ ఉంటుందని ఎంపీడీవో ఉన్నత అధికారులకు నివేదించినట్లు తెలిపారు. గ్రామసభ నిర్వహించి గ్రామపంచాయతీ భవనాన్ని ఎంపీడీవో కార్యాలయానికి అప్పగించనున్నారు.

## ప్రజా పాలనా ప్రజలపాలన అంటే ఇదా

రాయికోడ్ మండలం. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్. రాయికోడ్,ఈ స్పీడుతో పథకాలను అన్ని గ్రామాల్లో అమలు చేయాలంటే 60 సంవత్సరాలయినా సరిపోదు వెంటనే అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను అందరికీ అమలు చేయాలని బీఆర్ఎస్ యువనాయకుడు. పవన్ కుమార్ డిమాండ్. ప్రభుత్వ పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయని హెచ్చరిక. ఎన్నికల ప్రచారంలో మండలానికి ఒక ఊరిలోనే పథకాలు అమలుచేస్తామని కాంగ్రెస్ చెప్పిందా.? గ్యారంటీ కార్డులను కేవలం మండలానికి ఒక ఊరిలోనే పంచారా.? కేవలం మండలానికి ఒక ఊరులోని ప్రజలు మాత్రమే కాంగ్రెస్ కి ఓటు వేశారా.? ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు పవన్ కుమార్ సూటి ప్రశ్నలు. ఏడాదికాలంగా వాయిదాలు పెట్టి, ఇప్పుడు మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కదా. రాష్ట్ర ప్రభుత్వం నాన్చి, నాన్చి కేవలం మండలానికి ఒక గ్రామంలోని పథకాలను ప్రారంభించడం పైన రాయికోడ్ మండలం. భారత రాష్ట్ర సమితి యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అనేక గడువులు పెట్టి వాయిదాల మీద వాయిదాలు పెట్టి. చివరికి రాష్ట్ర ప్రజలను ఈరోజు మోసం చేసిన తీరు దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో కానీ, మొన్న సాయంత్రం వరకు కూడా ఏ రోజు కేవలం మండలానికి ఒక గ్రామంలోని పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేదని, తీరా ఈరోజు చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో గ్రామంలో మాత్రమే పథకాలను ప్రారంభించి చేతులు దులుపుకుందన్నారు. ఇది ముమ్మాటికి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఈ స్పీడుతో ప్రభుత్వం పథకాలను అమలు చేసుకుంటూ పోతే 60 సంవత్సరాలైనా తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వాలను అమలు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. దాడువై పవన్ కుమార్. విలేకరు అడిగిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై స్పందించారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా.? మండలానికి ఒక గ్రామంలోనే కాంగ్రెస్ తన గ్యారెంటీ కార్డులను పంచిందా అన్నారు. ఎన్నికల ముందు కూడా ఇదే మాదిరిగా మండలానికి ఒక ఊరిలో ప్రచారం చేసి ఆ మేరకే హామీలు ఇచ్చి, ఆయా గ్రామాల్లోని ప్రజలను ఓట్లు వేయమని అడిగారని బీఆర్ఎస్ పార్టీ యు-వనాయకుడు. పవన్ కుమార్ ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మర్చిపోవద్దన్నారు. ఎన్నికల అప్పుడు అప్పటి మా బీఆర్ఎస్. ప్రభుత్వం పథకాలను కేవలం కొంతమందికే ఇస్తుందని అడ్డగోలుగా అబద్ధాలు చెప్పిన



కాంగ్రెస్ పార్టీ ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు చెప్పిన అందరికీ అన్ని పథకలు అని మాట మరిచి, నేడు కొందరికే కొన్ని. పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ కాంగ్రెస్ నయవంచనను క్షమించదన్నారు. ఎన్నికలప్పుడు. రాష్ట్రంలోని ప్రతి మండలం. ప్రతి గ్రామంలోని. ప్రతి ఇంటా. అబద్ధపు హామీలను ఊదరగొట్టి. వన్ ఇయర్ తరువాత వన్ విలేజ్ అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేళ్లు. ఓపిక పట్టడానికి మేము సిద్ధం కానీ, ఏరు దాటక తెప్ప తగలేసే. మీ ఏడాది దగా పాలన చూసిన తరువాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరన్నారు. పథకాలు రాని గ్రామాల్లో. రేపటి నుంచి. ప్రజా రణరంగమే జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ దుర్మార్గానికి మోసానికి అనేక రకాలుగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే మండలానికి ఒక ఊరు అన్న మోసపూరిత విధానాన్ని పక్కనపెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్ డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని హెచ్చరించారు.

## మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం

### కొరకు భవనం పరిశీలన చేసిన అధికారులు నాయకులు



దుబ్బాకఆర్సీ/ అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం కొరకు తాహిసిల్దార్ కార్యాలయము వెనకాల ఉన్నటువంటి భవనాన్ని పరిశీలించిన అధికారులు నాయకులు. ఈ భవనంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని ఇక్కడ తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ కార్యాలయాలు దగ్గరగా ఉన్నాయని ప్రజలకు రవాణా పరంగా కూడా అణువుగా ఉంటుందని దీనిలోనే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులకు వివరించిన స్థానిక నాయకులు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి, దుబ్బాక ఎంపీడీవోలు గణేష్ భాస్కర్ శర్మ అక్బర్ పేట మాజీ సర్పంచ్ బుచ్చయ్య భూంపల్లి ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాల గౌడ్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కూతురి కుమార్ పోతారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి జంగం నాగరాజు దేవుని భూమయ్య పంచాయతీ సెక్రెటరీ అశోక్ రెడ్డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రీలిప్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన

### దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని సిఎం రీలిప్ ఫండ్ నిరూపేదలకు వరం లాంటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ అన్నారు.దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీకి చెందిన మంత్రి సాయమ్మ కు 33000/- రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు మల్లు గారి చంద్రారెడ్డి అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఆకుల భరత్ 20 వ వార్డు అధ్యక్షులు ఐరేణి సాయి తేజ గౌడ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దాసరం లక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఆలేటి సరోజన సీనియర్ నాయకులు 1వ వార్డు అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నా

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: 2023 ఎన్నికల మేనిఫెస్టోలో తను రైతుల కోసం చేస్తానన్న రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ రైతు భరోసా పథకాలను పేద బడుగు బలహీన వర్గాల రైతులకు భూమిని నమ్ముకొని జీవిస్తున్న రైతు సోదరులకు అందించడం ఎంతో సంతోషకరమైన విషయం. గణతంత్ర దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక్క రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకొని పైలెట్ ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిగా సాగు చేసే భూములకు రైతు భరోసా అందిస్తూ అలాగే ఇందిరమ్మ రైతు భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని ప్రజల మధ్యకు తీసుకువెళ్లి రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజలని నిజమైన జవాబుదారులను చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారాన్నరు. ఇంతటి గొప్ప పథకాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఇచ్చిన గ్యారంటీ లన్నీ పూర్తి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతులశ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి ఆకుల భరత్ మల్లు గారి రామచంద్రారెడ్డి దుబ్బాక పరశరాములు ఐరేని సాయి సత్తు శ్రీనివాసరెడ్డి అనంతుల రాజు మిద్దె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే సబ్బండ వర్గాలకు మేలు -మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో ఇందిరమ్మ రైతు భరోసా డబ్బులు జమ చేసినందుకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో మంగళవారం మీసం మహేందర్ యాదవ్ కార్యకర్తలు, రైతుల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్,జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర్ రాజనార్సింహా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ...నిరుపేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు కాకుండా బడాబాబులకు,బిఆర్ఎస్ కార్యకర్తలకు అందించారన్నారు. నేడు ప్రజా పాలన లో భాగంగా అమలవుతున్న ఆరు గ్యారంటీలు గత ప్రభుత్వం తప్పిదాలు చేసినట్లుగా కాకుండా నిజమైన అర్హులకు అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలనీ పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు సందబోయిన పర్శురాం, సెక్రటరీ కోరిమి రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఉడుత జయంత్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,ఫిషర్మెన్ జిల్లా సెక్రటరీ గుండు వెంకట్, నక్క రాజు, పుచ్చకాయల వెంకట్ రెడ్డి, బర్ల స్వామి,గుడిమల్ల మల్లేశం, భాస్కర్, మల్కా మహేందర్,కోలన్ గణేష్,వాసరి మల్లేశం, కుమార్, మంద శ్రీకాంత్, మండల తిరుపతి రెడ్డి, రాజు, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు

**- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**- రైతు భరోసా ఎకరానికి 6000 రైతుల అకౌంట్లోకి**

**- భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 6000 రూపాయలు**

**-ముఖ్యమంత్రి, మంత్రులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



దుబ్బాకఆర్సీ/ అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ భూంపల్లి భీమారావు మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కి, మంత్రులకు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రైతులు ఎవరు అధైర్య పడద్దని ప్రతి ఒక్కరికి రైతు భరోసా మార్చి 31 వరకు వస్తుందని తెలిపారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని రామేశ్వర పల్లి గ్రామాన్ని ఎంపిక చేసినందుకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పోతారెడ్డి పేట రెవెన్యూ పరిధిలో 2326 రైతులకు 3402 ఎకరంలకు గాను రెండు కోట్ల నాలుగు లక్షల 14 వేల 509 రూపాయలు రైతుల అకౌంట్లో జమ అయినవి అని తెలిపారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా మూడు నెలలు రైతుబంధు నిధులు వేసిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిందని అయినా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటకు ఎకరానికి 6000 చొప్పున రైతుల అకౌంట్లో వేస్తుందని తెలిపారు. సంవత్సరానికి ఎకరానికి 12,000 చొప్పున ఇస్తామని తెలిపారు. బిజెపి వారు కూడా రైతు భరోసా మీద మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. గత 11 సంవత్సరాల క్రితం ప్రజల అకౌంట్లో 15 లక్షల రూపాయలు జన్ దన్ ఖాతాల ద్వారా దన్,దన్ ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన చరిత్ర బిజెపి నాయకులు మర్చిపోయారా.అని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. రైతులు ఎవరు ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలు విని అధైర్య పడద్దని ఇది రైతు ప్రభుత్వం అని రైతులందరికీ మేలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కోరంపల్లి యాదవ రెడ్డి,మాజీ సర్పంచ్లు గుండా శంకర్ పోతారం ప్రతాప్ పెరిక మధు మాజీ ఎంపీటీసీలు అబ్బుల ఉమారాణి బాల గౌడ్ పాతూరి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ పూడూరి దయాకర్ ఫిషర్మెన్ మండల అధ్యక్షులు అనబోయిన చంద్రశేఖర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేర్యాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల :-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేర్యాల శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన చేర్యాల %ూ.×% నిరీష్ గారు, శ్రీ రాజరాజేశ్వర సిటి స్కాన్ పెద్ది శ్రీకాంత్ గారు ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ చింతల పవన్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే చేర్యాలలో కూడా క్రీడోత్సవాలు జరుగుతున్నాయన్నారు.ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా మరియు శారీరకంగా దృఢపరచడం అన్నారు అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు, మొబైల్ ఫోన్స్ కి అలవాటు పడి గ్రౌండ్లకి దూరమయ్యారు ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజం లో కలివిడిగా ఉండలేక చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నాయన్నారు.కాబట్టి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శరీరక దృఢత్వంతోనే మానసిక దృఢత్వం లభిస్తుందని అలాగే విద్యార్థి స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ తో జీవితంలో గెలుపోటములు సహజమని కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని



ఇలా ప్రతి ఆట మనకు స్ఫూర్తి నిస్తుందని కావున ప్రతి విద్యార్థి పాల్గొని ఈ ఖేలో భారత్ అభియాన్ ని విజయవంతం చెయ్యాలని కోరారు. అనంతరం క్రీడల్లో గెలుపొంది న క్రీడాకారులకు బహుమతులు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. పెద్ది శ్రీకాంత్ కుమార్ గారు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో రాజు, రాజేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి క్షీరాభిషేకం చేసిన

**దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తుక్కాపూర్ గ్రామస్తులు**



తొగుట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినందుకుగాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ చిత్రపటానికి తుక్కాపూర్ గ్రామం మల్లన్నసాగర్ ముంపు గ్రామం కావున తుక్కాపూర్ గ్రామస్థులను ఆదుకోవాలని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి 237 ఇండ్లు సాంక్షన్ చేయించి తుక్కాపూర్ గ్రామాని ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి తుక్కాపూర్ అభివృద్ధికి దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కితుక్కాపూర్ గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తుక్కాపూర్ గ్రామపంచాయతీ వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి,బుస నిరంజన్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ లింగాల కృష్ణ ఊళ్లేంగల సాయి, తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రింకల స్వామి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ చిక్కుడు భాస్కర్, చిక్కుడు గోపాల్ నాయకులు మధుసూదన్ రెడ్డి,చిక్కుడు స్వామి,కర్ణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్,రోడ్డు నిబంధనల గురించి

**అవగాహన కల్పించిన చేర్యాల ఎస్ఐ నిరేష్**



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల ఎస్ఐ నిరేష్, సిబ్బందితో కలిసి చేర్యాల పట్టణంలో యువకులకు, గ్రామ ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి తెలియజేసారు ఇందులో భాగంగా 1.డ్రంక్ అండ్ డ్రైవ్ 2. సీటు బెల్టు వాడకం 3.హెల్మెట్ వాడకం 4.అతివేగం 6. రాంగ్ సైడ్ డ్రైవింగ్ 7. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు 8.త్రిబుల్ రైడింగ్ 9. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.

## గాగిలాపూర్ యువకులను సన్మానించిన పోలీసులు



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో గల శివాలయంలో చోరీకి పాల్పడిన దొంగను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన గ్రామ యువకులు సకినాల బాలకృష్ణ, బస్వరాజు స్వామి, కనుకుంట్ల ప్రశాంత్, తుమ్మలపల్లి సంతోష్ లను గ్రామంలో ఎస్ ఎస్ షేక్ మహబూబ్ ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో మన చుట్టూ జరిగే నేరాలపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఆలయంలో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఆలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ అనిల్, ఆలయ అర్చకులు ఆగచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మౌంటైనిర్ విహాన్ రామ్ ని అభినందించిన గవర్నర్



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని హనుమతండ గ్రామానికి చెందిన జాటోత్ విహాన్ రామ్ (9) మంగళవారం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. గతవారం ఆఫ్రికాలోని అత్యంత ఎత్తు అయిన కిలిమంజారో పర్వతాన్ని అవరోదించిన విహాన్ రామ్ జాటోత్ నో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ అభినందించారు. చిన్నతనంలోనే సాహసోపేతమైన పర్వతారోహణను ఎంచుకోవడం గొప్ప విషయమని ఆయన అభినందించినట్లు తన తండ్రి జాటోత్ తిరుపతి నాయకులు అన్నారు. విహాన్ రామ్ వచ్చే నెలలో ఆస్ట్రేలియాలోని కోయాస్కో తర్వాత అని అవరోధించనున్నట్లు తండ్రి తిరుపతి నాయక్ తెలిపారు. గవర్నర్ ను కలిసిన సందర్భంగా విహాన్ రామ్ కు రాష్ట్ర గవర్నర్ చేతి గడియారాన్ని బహుకరించినట్లు తెలిపారు. గవర్నర్ ను కలిసిన వారిలో విహాన్ తో పాటు తన తల్లి వాణి కోచ్ లంకల మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహా ప్రతిష్ట ఆహ్వానం శ్రీశ్రీ శ్రీ మాధవానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లిలోనూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆహ్వానం 31.01.25 నుండి 04.02.25 వరకు పోతంశెట్టిపల్లి గ్రామ నాయకులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ యాద గౌడ్ తాజా మాజీ సర్పంచ్ నర్సింహులు కాంగ్రెస్ బి ఆర్ఎస్ బిజెపి నాయకులు ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి దివ్య ఆశీస్సులతో నర్సాపూర్ కాంసెన్సీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ టి పి సి సి అధ్యక్షులు ఆవుల రాజిరెడ్డి బిజెపి నాయకులు మురళి యాదవ్ కొల్చారం మండలం అధికారులు మండల ఎమ్మార్వో గఫర్ మియా కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ లకు ఆహ్వాన పత్రిక అందించారు పోతంశెట్టిపల్లి లో నాలుగు రోజులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని రాజకీయ మరియు నాయకులకు అధికారులకు ప్రజలకు ఆహ్వానం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మరియు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారి దివ్య ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదం స్వీకరించాలని ఆహ్వానాన్ని అందించారు.

## మాఘ అమావాస్యకు కొప్పల్ దేవాలయం ముస్తాబు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మాఘ అమావాస్య పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శ్రీ కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం సర్వాంగ సుందరమంగా ముస్తాబు చేస్తున్నారు.. ఈనెల 29న మాఘ అమావాస్య సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.. భక్తులు ఉదయమే ఆలయ కోనేటిలో పవిత్ర స్నానాల ఆచరించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. మీకు జాము నుండి అధిక సంఖ్యలో భక్తులు వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారణలతో స్వామివారికి ఆకుల పూజ అన్న పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ బాధ్యతలు తెలిపారు.. భక్తులందరికీ మంచినీటి సౌకర్యం అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా ప్రియాంక కాలనీలో పోచమ్మ దేవాలయం

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయం ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది .. ఈనెల 30.. 31వ తేదీలలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈనెల 30వ తేదీన గణపతి పూజ.. పుణ్యాహవాచనము. అఖండ దీపారాధన.. నవగ్రహ పూజ.. తదితర పూజా కార్యక్రమాలు.. ఈనెల 31వ తేదీన యంత్ర ప్రతిష్టాపన అమ్మవారి ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.. భక్తులు అధిక సంఖ్యలో పోచమ్మ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.



# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

## తూప్రాన్ మున్సిపల్ మేనేజర్ రఘువర్ధన్



తూప్రాన్: మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ను తూప్రాన్ మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మనోరహాబాద్ ఎస్సై శభాష్ గౌడ్, వేరువేరుగా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రఘువరన్, మనోహరాబాద్ ఎస్సై కార్యాలయంలో శభాష్ గౌడ్, సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారదిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిఓ శ్రీధర్ రెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర దేవస్థానానికి హౌస్ మైక్ సెట్ డొనేట్ చేసిన డాక్టర్ చౌదరి వెంకటేశం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయ–ణ ఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ బోరంచ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ కెతాకి సంగమేశ్వర దేవస్థానానికి మంగళవారం బోరంచ గ్రామానికి చెందిన డాక్టర్ చౌదరి వెంకటేశం 50వేల రూపాయల విలువైన హౌసా మైక్ సెట్ దేవాలయానికి డొనేట్ చేయడం జరిగింది వారికి ఆ భగవంతుడి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి పటేల్ తానాజీ సేటు మల్లన్న పుట్టి బక్కన అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జమ చేసిన రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమైనట్లు మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎవరు రామకృష్ణ తెలిపారు. ఈ పథకం ద్వార ధర్మారం గ్రామంలో 298 రైతుల ఖాతాలలో 47 86 198 రూపాయలు రైతు ఖాతాలలో డబ్బులు జమ చేసినట్లు ఏవో రామకృష్ణ తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద అందిన డబ్బులను వ్యవసాయానికి ఉపయోగించుకోవచ్చని సూచించారు.

# అక్రమ నిర్మాణాలు నేలమట్టం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 181లో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. తాసిల్దార్ బిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమ కట్టడాలను కూల్చివేతలు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సామాగ్రి చోరి



రేగోడు మేజర్ న్యూస్: వీడియో కాన్ఫరెన్స్ సామాగ్రి చోరి అయిన సంఘటన రేగోడు మండలం లోని టి లింగంపల్లి రైతు వేదికలో జరిగింది. మంగళవారం ఎస్సై పోచయ్య తెలిపిన వివరాల ప్రకారం ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న సుభాష్ మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కోసం తాళం తీసి చూడగా వీడియో కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఆరు మైకులు, కీబోర్డు, మౌస్ చోరీకి గురి అయిందని సుమారు దీని విలువ 65 వేలు ఉంటుందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ గా రఘు బాధ్యతలు



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్చార్జి కమిషనర్ గా రఘు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక నాయకులు ప్రజల సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా బి.సంధ్య బాధ్యతలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా బి.సంధ్య ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అందరి భాగస్వామ్యంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు.